# కేసుల పరిశోధన త్వరితగతిన చేపట్టాలి

## మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ నరసింహ

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి 10, ప్రభాతవార్త :** పోక్సో, ఎస్సీ, ఎస్టీ, క్రైం కేసుల పరిశోధన త్వరితగతిన పూర్తి చేయడంలో శ్రద్ధ వహించాలని ఎస్పీ నరసింహ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ నేర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నకిలీ విత్తనాల మీద ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పేలుడు పదార్థాల అక్రమ నిల్వలపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సీసీటీఎన్ఎస్‌లో సర్టిఫికెట్స్ అప్‌లోడ్ చేయడంలో ప్రత్యేక శ్రద్ధ కనబర్చిన మొదటి మూడు పోలీస్ స్టేషన్లు, ఒక సర్కిల్ ఆఫీస్ ఎస్‌హెచ్‌వోలు, సీఐ, ఆపరేటర్లకు ఎస్పీ నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో డీఎస్పీలుమహేశ్, రమణారెడ్డి, ఆదినారాయణ, మధు, లక్ష్మణ్, శ్రీనివాసులు, ఎస్సైలు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



పోలీస్ అధికారులను నగదు బహుమతితో సత్కరిస్తున్న ఎస్పీ

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

## ఈ నెల 13న ప్రజావాణి రద్దు...

**నాగర్‌కర్నూల్‌జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 10 ప్రభాతవార్త:** ప్రతి సోమవారం ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 13వ తేదీన సోమవారం నిర్వహించే ప్రజావాణిని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం మహబూబ్‌నగర్, రంగారెడ్డి హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఈ నెల 13వ తేదీన నిర్వహించాల్సిన ప్రజావాణిని రద్దు చేశామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల పోలింగ్ నిర్వహణలో జిల్లా యంత్రాంగం మరియు అధికారులు నిమగ్నమైనందున రద్దు చేస్తున్నట్లు తెలిపారు. విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని సూచించారు. 13వ తేదీ సోమవారం ప్రజలు ఎవరు కూడా జిల్లా కేంద్రం, కలెక్టరేట్‌కు రావద్దన్నారు.



జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

## ప్రతి వర్షపు బొట్టునూ ఒడిసిపట్టాలి..

**మహబూబ్‌నగర్ కలెక్టర్ జి రవినాయక్**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి 10, ప్రభాతవార్త :** వర్షపు బొట్టునూ పట్టుకుని రక్షించి నిల్వ చేయాలని మహబూబ్‌నగర్ కలెక్టర్ జి రవి నాయక్ సూచించారు. భారత ప్రభుత్వం, యువజన సర్వీసులు, కేంద్ర జలశక్తి శాఖ, నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో రూపొందించిన ఖ క్యాచ్ ది వాటర్ఃఅనే గోడపత్రికను మహబూబ్‌నగర్ కలెక్టరేట్ సమీకృత కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. తాగునీటికి, భూగర్భ జలాలను పెంచేందుకు వర్షపు నీటిని సంరక్షించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. నీటితోనే మానవ మనుగడ ముడి పడి ఉందని, అలాంటి నీటి సంరక్షణకు కృషి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. నీటి వృధాను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా యువజన అధికారి కోటానాయక్, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.




గోడపత్రికను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ జి రవినాయక్

## ఈనెల చివరి నాటికి మన ఊరు మన బడి పనులు పూర్తి చేయాలి..

**జిల్లా ఇంచార్జీ కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్**

**వనపర్తి ప్రతినిధి, మార్చి 10 ప్రభాతవార్త:** మార్చి చివరి నాటికి మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాలలోని పనులు పూర్తి చేయాలని జిల్లా ఇంచార్జీ కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్ అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో మన ఊరు మన బడి కార్యక్రమం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 56 పాఠశాలల్లో సీసీ రోడ్డు పనులు, కాంపౌండ్ వాల్, కిచెన్ షెడ్ ఫ్లోరింగ్ లెవెల్, టాయిలెట్స్ పనులు ఈ నెలాఖారు నాటికి పూర్తి చేయాలని అన్నారు. పూర్తి అయిన పాఠశాల పెయింటింగ్ పనులు 20లోపు పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ శ్రవణ్ కుమార్, డీఈఓ రవీందర్, డీఆర్డీఓ నరసింహులు, పీఆర్ ఈఈ మల్లయ్య, ఇంజనీర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఇంచార్జీ కలెక్టర్

## ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో ప్రిసైడింగ్ అధికారిదే కీలకపాత్ర

**నారాయణపేట ప్రతినిధి, మార్చి 10 ప్రభాతవార్త :** ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో ప్రిసైడింగ్ అధికారిదే కీలక పాత్ర అని (ఏఈఆర్ఓ) ఆర్డీఓ రాంచందర్ అన్నారు. ఈ నెల 13వ తేదీన జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై శుక్రవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రిసైడింగ్ అధికారులు, రూట్ ఆఫీసర్లు, మైక్రో అబ్జర్వర్లకు ఎన్నికల నిర్వహణపై తుది విడత శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా రూట్ ఆఫీసర్లు, మైక్రో అబ్జర్వర్లు, ప్రిసైడింగ్ ఆఫీసర్లు ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఎలా పని చేయాలి వారి బాధ్యతలపై అవగాహన కల్పించారు. ఎన్నికల నిర్వహణపై ప్రత్యేక శిక్షణ పొందిన డిఈఓ లియాఖత్ అలీ, బిసి సంక్షేమశాఖ అధికారి కృష్ణమాచారితో కలిసి బాధ్యతలపై అవగాహన కల్పించడంతో పాటు అనుమానాలను నివృత్తి చేశారు. ప్రొజెక్టరు తెరపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ఏమైనా అనుమానాలు ఉంటే ఇక్కడే నివృత్తి చేసుకోవాలని ఎక్కడ చిన్న పొరపాటు చేయవద్దని తెలియజేశారు. జిల్లాలో 664 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని, ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు 5 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటే చేయడం జరిగిందన్నారు. సోమవారం మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి మెటీరియల్ జాగ్రత్తగా పరిశీలించి తీసుకుని పోలింగ్ కేంద్రానికి సకాలంలో చేరుకుని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. సాయంత్రం 4 గం.ల వరకు పోలింగ్ సజావుగా నిర్వహించి డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌కు పూర్తి మెటీరియల్‌తో నిబంధనల ప్రకారం హైదరాబాద్‌లోని రిసెప్షన్ కేంద్రంలో అప్పగించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డిఈఓ లియాఖత్ అలీ, బిసి సంక్షేమ అధికారి కృష్ణమాచారి, రూట్ ఆఫీసర్లు, మైక్రో అబ్జర్వర్లు, ప్రిసైడింగ్ అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్డీఓ రాంచందర్



పాల్గొన్న అధికారులు

## మంత్రికి పరామర్శ..

**కొత్తకోట, మార్చి 10 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఇటీవలె శస్త్ర చికిత్స జరిగింది, శుక్రవారం హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లొ మంత్రి నిరంజన్ రెడ్డిని జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ వామన్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ విశ్వేశ్వర్ లు మంత్రి నిరంజన్ రెడ్డి ని కలిసి ఆరోగ్య యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి ప్రశాంత్, గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షుడు కొల్లంపల్లి యాదవ్, వినోద్ సాగర్‌లు కలిసారు.



మంత్రిని కలిసిన ప్రజా ప్రతినిధులు

# మహబూబ్‌నగర్‌కు.. మరో మణిహారం..!

- భూత్పూర్-చించోలి హైవే పనులు ప్రారంభం
- వీరన్నపేట, టీడీగుట్ట మీదుగా మరో బైపాస్
- హైదరాబాద్ రింగ్‌రోడ్డు స్థాయిలో మహబూబ్‌నగర్‌లో ఏర్పాటు
- మీడియా సమావేశంలో పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్



రోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి 10, ప్రభాతవార్త :** టీడీ గుట్ట, వీరన్నపేట మీదుగా నిర్మించనున్న మరో నూతన బైపాస్ మహబూబ్‌నగర్‌కు మణిహారంగా మారనున్నదని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాకట, క్రీడా శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. భూత్పూర్ నుంచి కోస్గి మీదుగా చించోలి వరకు నిర్మించే హైవే పనుల భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అనంతరం మీడియాతో మాట్లాడారు. వీరన్నపేట, టీడీగుట్ట మీదుగా నిర్మించే బైపాస్ వల్ల మహబూబ్‌నగర్ పట్టణానికి రోడ్డు కనెక్టివిటీ మరింత విస్తృతం అవుతుందన్నారు. చించోలి హైవేలో భాగంగా భూత్పూర్ నుంచి మహబూబ్‌నగర్ పట్టణంలో బైపాస్ రోడ్డు నిర్మాణం సహా కోస్గి సమీపంలోని దుద్యాల గేట్ వరకు సుమారు 60కి.మీ. రోడ్డు నిర్మాణ పనులను రూ.475.74కోట్లతో చేపట్టినట్లు వెల్లడించారు. చించోలి హైవే నిర్మాణం వల్ల ముంబై వెళ్లేందుకు సుమారం 90కి.మీ. దూరం తగ్గుతుందన్నారు. కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఏపీ, మహారాష్ట్ర వాహనాలు చించోలి మీదుగా వెళ్లడం వల్ల ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. సీఎం కేసీఆర్ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో మాట్లాడి హైవే మంజూరు చేయించారన్నారు.

**టీడీగుట్ట, వీరన్నపేటకు మహర్దశ..**

ప్రస్తుతం ఉన్న బైపాస్‌కు అదనంగా మరోబైపాస్ రావడం వల్ల టీడీగుట్ట, వీరన్నపేటకు మహర్దశ పట్టనున్నదని మంత్రి పేర్కొన్నారు. బైపాస్ నిర్మాణం వల్ల పెద్ద పెద్ద పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందన్నారు. యువతకు కూడా మంచి ఉద్యోగ ఉపాధి అవకాశం ఏర్పడుతుందన్నారు. హైదరాబాద్‌లోని రింగ్‌రోడ్డు స్థాయిలో జిల్లాల పరిధిలో మొట్టమొదటిసారిగా బైపాస్ పనులు పూర్తి చేస్తామని, ఏడాదిలోపే పనులు పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామన్నారు. గత 12ఏండ్లు పెండింగ్‌లో ఉన్న భూత్పూర్-మహబూబ్‌నగర్ బ్రిడ్జిల నిర్మాణాలను ఏడాదిలోపు పూర్తి చేస్తామన్నారు. కాలుష్య రహిత లిథియం గిగా పరిశ్రమ తీసుకొస్తే అభివృద్ధి నిరోధకులు కాలుష్యం పేరిట కుట్రలు పన్నుతూ పరిశ్రమను అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. భవిష్యత్తులో జిల్లా కేంద్రంలో పది లక్షలకు పైగా జనాభా పెరుగుతుందని మహానగరంగా మారుతుందని అదే స్థాయిలో అభివృద్ధి కూడా ఉంటుందన్నారు.

**లిథియం పరిశ్రమపై ఎన్ఆర్ఐల హర్షం..**

ఇటీవల తాను జర్మనీ పర్యటనకు వెళ్లినప్పుడు అక్కడ ఉద్యోగాలు చేస్తున్న మన ప్రాంతానికి చెందిన యువకులు దివిటిపల్లి వద్ద ఏర్పాటు చేస్తున్న లిథియం పరిశ్రమపై స్పందిస్తూ అంత పెద్ద పరిశ్రమ రావడంపై హర్షం వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఐటీ కమ్ ఎనర్జీ పార్క్ స్టార్టప్స్ ఏర్పాటుకు వారిని ఆహ్వానించినట్లు తెలిపారు.

**నెలాఖరుకు ఐటీ టవర్ ప్రారంభం..**

ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దివిటిపల్లిలోని ఐటీ టవర్‌ను ఈ నెలాఖరుకు ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు. వలసల జిల్లా అని అవహేళన చేసిన వారికి గుణపాఠం చెబుతూ పెద్ద ఎత్తున పరిశ్రమల నిర్మాణంతోపాటు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను పెంచుతామని ఆయన అన్నారు. చిన్న చిన్న రోగాలకు హైదరాబాద్ వెళ్లే పరిస్థితి నుంచి నేడు క్యాన్సర్ లాంటి మహమ్మారి రోగాలకు చికిత్స అందించేలా 1000పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, ముడా చైర్మన్ గంజాజి వెంకన్న, వైస్ చైర్మన్ తాటి గణేశ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, రాములు, దివాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఇంటర్ బోర్డు నియమాలు ఖచ్చితంగా పాటించాలి...

**- ఈ నెల 15 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం - జిల్లా ఇంటర్ పరీక్షల కన్వీనర్ జి.వెంకటరమణ**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 10 ప్రభాతవార్త:** ఇంటర్ పరీక్షలు రాయబోయే విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకూ డదని, మరియు ఒక్క నిముషం ఆలస్యమై న పరీక్ష కేంద్రంలోకి అనుమతి లేదని జిల్లా ఇంటర్ పరీక్షల నిర్వహణ కమిటీ కన్వీనర్ జి.వెంకటరమణ అన్నారు. 2022-23 విద్యా సంవత్సరం వార్షిక పరీక్షలు మార్చి 15వ తేదీ నుంచి ప్రారం భమవుతున్న నేపథ్యంలో పరీక్ష కేంద్రాల నిర్వాహకులైన చీఫ్ సూపరింటెండెంట్ మరియు డిపార్ట్‌మెంటల్ అధికారులకు, కస్టోడియన్లకు పరీక్షల నిర్వహణ అవగాహ న సమావేశాన్ని నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ సమావేశా నికి జిల్లా ఇంటర్ పరీక్షల నిర్వహణ కమిటీ కన్వీనర్ జి.వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి పరీక్ష కేంద్రంలో మంచినీటి సౌక ర్యం కల్పించి మూత్రశాలలు, పరిశుభ్రత మరియు గాలి వెలు తూరు వచ్చే విధంగా పరీక్ష కేంద్రాల గదులను సిద్ధం చేసుకో వాలన్నారు. పరీక్ష కేంద్రాలు నిర్వహించు ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించబడునని, జిరాక్స్ సెంటర్లు మూసివేయటకు అధి కారులు ఆదేశాలు జారీ చేయాలన్నారు. జిల్లా లోని 31 పరీక్ష కేంద్రాల్లో రెండు సెట్టింగ్స్ స్క్వాడ్ బృందాలు, రెండు ఫ్లయింగ్ సా స్క్వడ్ బృందాలు జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు నిరంతరం ఆకస్మిక తనిఖీలు చేస్తుం టారన్నారు. పరీక్ష కేంద్రంలోకి ఎటువంటి సెల్‌ఫోన్, క్యాలిక్యులేటర్ ఇతర ఎల్కాక్ట్రానిక్ పరికరములకు అనుమతి లేదని తెలిపారు. పరీక్షలు ముగిసిన వెంటనే సంబంధిత పోస్ట్ కార్యాలయంలో స్పీడ్ పోస్ట్ ద్వారా జవాబు పత్రాలు పంపాలన్నారు. ప్రశ్న పత్రములు సంబంధిత స్టోరేజ్ పాయింట్ నుంచి తీసుకెళ్లే సమయంలో, సమాధాన పుస్తకాలు తీసుకెళ్లే సమయంలో ఖచ్చితంగా బందోబస్తుతో వెళ్లాలని సూచించారు. సమావేశంలో జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు ప్రిన్సిపాల్ డి.ప్రభాకర్ వర్ధన్‌రెడ్డి, జూనియర్ లెక్చరర్లు డి.సైదులు, ఆయా పరీక్షల సెంటర్ల అధికారులు పాల్గొన్నారు.



# కేసీఆర్ ఆశయాన్ని దారి మళ్లిస్తున్నారు...!

**కల్వకుర్తి, మార్చి 10 ప్రభాతవార్త:** కేసీఆర్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం అద్వితీయంగా సబ్బండ వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రణాళిక బద్ధంగా కృతినిశ్చయ్యంతో పనిచేస్తుందని మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్ పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలోని యూటీఎఫ్ భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రజా సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందించడంలో స్థానిక ప్రజా ప్రతినిధులు పూర్తిగా విఫలమవుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పరితపిస్తూ సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు, కేటీఆర్ తదితర ముఖ్య నేతలు అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. క్షేత్ర స్థాయిలో ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్న కొంత మంది వ్యవహారంతో కేసీఆర్ ప్రభుత్వానికి నష్టం చేకూరుతుందని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీకి సంబంధించి అనేక నియోజకవర్గాల్లో నాయకత్వ మార్పుతోనే వచ్చే ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన పేర్కొన్నారు. నాయకత్వ మార్పులు చేపట్టకపోతే పార్టీకి తీరని నష్టం వాటిల్లుతుందన్నారు. 30 ఏళ్ల క్రితం తాను మంత్రిగా, ఎమ్మెల్యేగా కల్వకుర్తి ప్రాంతం కోసం అవిశ్రాంతంగా పనిచేసినట్లు తెలిపారు. తాను ఎమ్మెల్యేగా, మంత్రిగా కల్వకుర్తి నియోజకవర్గంలో సుద్దకల్ బి డ్జి నిర్మించడంతో కల్వకుర్తి నుంచి నాగర్‌కర్నూల్ తదితర ప్రాంతాలకు రవాణా సౌకర్యాన్ని పెంపొందించినట్లు పేర్కొన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం కేంద్రంలో బస్టాండ్, బస్ డిపో, ఐటీఐ కళాశాల, గురుకుల పాఠశాలలు, వసతి గృహాలు, 220 కేవీ నిర్మాణం ఏర్పాటు చేసి కల్వకుర్తి ప్రాంతంలోని తండాలు, గ్రామాలు, పల్లెలకు విద్యుత్ సరఫరా మొట్ట మొదటిసారి అందించడం జరిగిందన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల సాగునీరు, వెల్దండ, ఆమనగల్లు మాడ్గుల, కడ్తాల్, తలకొండపల్లి తదితర మండలాలకు ఎందుకు అందడం లేదని ప్రశ్నించారు. గోకారం చెరువు 1000 ఎకరాల సాగునీరు వసతితో పాటు చేపల వ్యాపారంతో ముదిరాజులు జీవనం సాగించే వారని తెలిపారు. డీఎల్ఐ ప్రాజెక్టు పేరుతో గోకారం చెరువును నిర్వీర్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నాయకత్వ లోపంతోనే కల్వకుర్తి అభివృద్ధి శూన్యమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో మాజీ సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, నాయకులు రషీద్, అంజయ్యగౌడ్, రామాంజనేయులు, రాము, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్

## ఘనంగా శ్రీశ్రీశ్రీ పంచమసిద్ధి లింగ మహాస్వామి వారి రథోత్సవం..

**విశేషంగా పాల్గొన్న భక్తులు**

**మక్తల్, మార్చి 10 ప్రభాతవార్త :** మక్తల్ నియోజకవర్గం మాగనూరు మండలం, నేరెడుగాం గ్రామంలో శ్రీశ్రీశ్రీ పంచమసిద్ది లింగ మహాస్వామి వారి జాతర సందర్భంగా శుక్రవారం రథోత్సవం కన్నుల పండుగ జరిగింది. ముందుగా సిద్ధి లింగ మహాస్వాముల వారు దేవాలయ ప్రాంగణం నుంచి స్వామివారి విగ్రహాన్ని పల్లకిలో ఊరేగింపుగా తీసుకువచ్చి రథోత్సవంపై ఉంచారు. స్వామివారు పూజ నిర్వహించి మహా మంగళహారతి ఇచ్చి రథోత్సవాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వివిధ మతాలకు చెందిన స్వాములవారు వచ్చారు. జాతర మహోత్సవం సందర్భంగా మాగనూరు పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. సీఐ సీతయ్య తదితరులు పరిశీలించారు. కన్నుల పండుగగా రథోత్సవాన్ని వీక్షించడానికి రాష్ట్ర అంతర్ రాష్ట్రాల నుంచి భక్తులు పాల్గొన్నారు.



స్వామివారి రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

## హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర..

**కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ. 500లకే గ్యాస్**

**గద్వాల ప్రతినిధి, మార్చి 10 ప్రభాతవార్త :** హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర 17వ రోజు షేర్ అలీ వీధి, అశోక్‌నగర్‌లో జరిగింది. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పటేల్ ప్రభాకర్‌రెడ్డి, ప్రతి ఇంటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర గురించి వివరిస్తూ రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కాంగ్రెస్ పార్టీ చేసే హామీలను వివరిస్తూ ఈ యాత్ర కొనసాగింది. ఈ యాత్రలో మాజీ జడ్పీటిసి, జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఉమాదేవి, గద్వాల టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇసాక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్, జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ షేక్ జమాల్, ధరూర్ మండల అధ్యక్షులు శ్రీకాంత్‌గౌడ్, జిల్లా ఎంఎస్‌యుఐ అధ్యక్షులు వెంకటేష్, జిల్లా మైనార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు కిఫాయత్, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఇలియాస్, ఎస్సీ సెల్ నాయకులు విజయ్‌కుమార్, జిల్లా జనరల్ సెక్రెటరీ అలెగ్జాండర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ మజీద్, జిల్లా సేవాదళ్ జనరల్ సెక్రెటరీ అడ్వకేట్ శివ రాజ్, గద్వాల టౌన్ కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షుడు కౌసర్‌బేగ్, గద్వాల టౌన్ సేవాదళ్ అధ్యక్షులు బీసన్న, గద్వాల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ రంజిత్, రఘు, రాము, మైను, రమేష్, మైనార్టీ నాయకులు ఖాజా, అక్బర్, రాము, విరేష్, రఫీ, ఖాసిం, రైమత్ పటేల్, అచల్, మహబూబ్, రహిమాన్, షాహిద్, సుల్తాన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు

## ఆంగ్ల పదజాల పోటీల్లో ... పెద్దమందడి కేజీబీవీ విద్యార్థినిలు..

**ముగ్గురు విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు..**

**పెద్దమందడి, మార్చి 10 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో శుక్రవారం క్లాస్ మేట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఆంగ్ల పదజాల పోటీల్లో పెద్దమందడి మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నగదు బహుమతులను గెలుచుకున్నారు. వనపర్తి జిల్లాలో జనవరిలో నిర్వహించిన ఇంగ్లీష్ వొక్యాబులరీ పోటీల్లో 9వ తరగతికి చెందిన కావేరి, 7వ తరగతి చదువుతున్న బి.శ్రావణి, 6వ తరగతి చదువుతున్న ఎం.గాయిత్రిలు జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ముగ్గురు విద్యార్థులు కూడా ప్రథమ, ద్వితీయ స్థానాల్లో గెలుపొందారు. విద్యార్థులకు క్లాస్‌మేట్ క్లబ్ నిర్వాహకులు ప్రథమ విజేత వై.కావేరి కి రూ.9వేలు, మరో విజేత డి.శ్రావణి రూ.7వేలు, 2వ విజేత ఎం.గాయిత్రి కి రూ.3వేల నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఎస్ఓ లక్ష్మీదేవమ్మ, ఇంగ్లీష్ టీచర్ శ్రీదేవి, పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు.



నగదు బహుమతులను అందుకుంటున్న పెద్దమందడి కేజీబీవీ విద్యార్థినిలు

# ఘనంగా సావిత్రి బాయి పూలే వర్ధంతి



సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న టీజేపీసీ నాయకులు

**వనపర్తి టౌన్,మార్చి10 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో సావిత్రిబాయి 126వ వర్ధంతిని టీజేపీసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజావాగ్గేయకారుడు రాజా రామ్ ప్రకాష్ మాట్లాడుతూభారతదేశ తొలి మహిళాఉపాధ్యాయురాలు సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అర్ధాంగి సమాజ మార్పు కోరిన మానవతామూర్తి కవయిత్రి, గాయకురాలు సావిత్రిబాయి పూలే ఆధునిక భారత దేశ చరిత్రలో స్త్రీ,పురుష మార్గదర్శకులుగా నిలిచిన మహోన్నత దంపతులు పూలే, సావిత్రి బాయి మహిళా విముక్తి ఉద్యమాలకు పునాది అని అన్నారు. భారతదేశ ప్రథమ మహిళ ఉపాధ్యాయురాలు శూద్ర అతి శూద్ర పీడిత ప్రజల స్త్రీలకు తొలిసారి సామాజిక న్యాయ ఉద్యమాలు నడి పిన గొప్ప వీర వనిత అని అన్నారు కవి గాయకురాలిగా కావ్య పూలే రచ యితగా సంఘ సంస్కర్తగా సామాజానికి ఎనలేని సేవ చేసిన ధీరవనిత అని పేర్కొన్నారు. ఆధునిక భారతదేశంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే కుల వ్యవస్థను మానవహక్కులు కోల్పోయిన శూద్ర కులాల వారికి అన్ని కులాల మహిళలకు హిందూ సమాజం ఆదిత్య వర్గాలపై శతవిధాల పోరాడిన తొలి భారతీయ విద్యావేత్త అని అన్నారు. ఈ కార్యక్రమంలో కవి పండితుడు బూరోజు గిరిరాజాచారి, కవి శ్రేష్టుడువ్యాఖ్యాత డా.నాయ కంటి నరసింహ శర్మ, కళాకారుడు నందిమల్ల దప్పు నాగరాజు, వైఎస్ఆర్ టీపీ రాష్ట్ర నాయకుడు కోనేటి వెంకటేశ్వర్లు, మండ్ల దేవన్న నాయుడు, విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు పరమేశ్వరి చారి, సత్యంచారి, గంగాధర్ చారి, రమేష్ చారి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రాజనగరం రాజేష్, నాయకుడు ఎర్రం చంద్రయ్య, యుటిఎఫ్ నాయకుడు వెంకటేష్, పీఆర్‌టీయు నాయకుడు రంగ స్వామి, బీఎస్పీ నాయకుడు వెంకటస్వామి, ఆర్టీసీ నాయకులు సూర్యనారాయణచారి, రాములు, విద్యార్థులు పాల్గొన్నారు.

**వీపనగండ్ల, మార్చి 10 ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి, వనపర్తి జిల్లా ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు ఇంద్రకంటి వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ సమాజంలోని అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి అణగారిన వర్గాల్లో విద్యావ్యాప్తి కోసం పోరాటం



సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న దృశ్యం



సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న దృశ్యం

చేసిన గొప్ప సంఘసంస్కర్త సావిత్రి బాయి అని అన్నారు. స్త్రీల విద్యాభివృద్ధి కోసం, హక్కుల కోసం పోరాటం చేసిన మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అని, ప్రతి మహిళ సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ మౌలాలి, రామచంద్రయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**దేవరకద్ర, మార్చి 10 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలో శుక్రవారం సావిత్రిబాయిపూలే వర్ధంతి వేడుకలను ఆయా గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కౌకుంట్లలోనిగడిషెపర్డ్ ప్రవేటు పాఠశాల లోసావిత్రిబాయిపూలే వర్ధంతివేడుకలను ఘనంగా నిర్వహించారు. సావిత్రి బాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

**అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో:** దేవరకద్రలో శుక్రవారం అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో కూడ సావిత్రిబాయిపూలే వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఇక్కడ కూడ సావిత్రిబాయిపూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## వికలాంగులకు, వృద్ధులకు పింఛన్లు ఇవ్వని అధికారులు!

**వనపర్తి టౌన్,మార్చి10 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లాలో వికలాంగులకు, వృద్ధులకు ఆసరా పింఛన్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని వికలాంగులు కోరుతున్నారు. గ్రామాల్లో పోస్టాఫీసుల ద్వారా పెన్షన్లు అందుతున్నాయని, కానీ బ్యాంకుల ద్వారా పెన్షన్లు రావడం లేదని తెలిపారు. అధికారులు రెగ్యులర్ గా బ్యాంకులకు జాబితా పంపడం లేదని అన్నారు. అధికారులపై చర్యలుతీసుకుని, పెన్షన్లు రెగులర్ గా ఇవ్వాలని జిల్లా కలెక్టర్ దీనిపై వెంటనే స్పందించాలని పింఛన్లు ఇప్పించాలని వారు ఒక ప్రకటనలో కోరారు. వికలాంగులు గంధం లక్ష్మయ్య, శ్రీనివాసులు, లగి శెట్టి కుష్ కుమార్, ఎస్.చంద్రశేఖర్, అన్నపూర్ణ లు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

**వనపర్తి టౌన్,మార్చి10 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ కళాశాలలో (కో-ఎడ్ నందు) వాణిజ్య-1, కంప్యూటర్స్-1 ఖాళీలు ఉన్నట్లు ఆయన తెలి పారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వృక్షశాస్త్రం-1, ఆత్మకూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంగ్లం-1, వాణిజ్యం-1 ఖాళీలు ఉన్నాయని ఆసక్తిగల అభ్యర్థులు సంబందిత సబ్జెక్టులలో 55%మార్కులు కలిగి ఉండి(ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50%) కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు. సంబందిత సబ్జె క్టులలో పీహెచ్‌డీ లేదానెట్/సెట్ విద్యార్హతలు కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు పత్రాలను ఆయా కళాశాలలో ఈనెల 16వ తేదీ సాయంత్రం 5గంటలలోపు ఇవ్వవలసిందిగా కోరారు. మార్చి17 ఉదయం10గంటలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కో-ఎడ్)లో ఇంటర్వ్యూ, డెమోలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ ధరలు

**దేవరకద్ర,మార్చి 10 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు శుక్రవారం 27 కింటాళ్ళ ఆముదాలను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ఆముదాలకు అత్యధికంగా రూ.6349 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.6259 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## బహుజనుల శోభాయాత్ర మండల కమిటీ ఎన్నిక



**దేవరకద్ర, మార్చి10 ప్రభాతవార్త:** దేవరకద్రలో శుక్రవారం బహుజనుల శోభాయాత్ర నూతన మండల కమిటిని ఎన్నుకొన్నారు. బహుజనుల మహనీయుల శోభాయాత్ర సందర్భంగా ఈ కమిటిని స్థానిక అంబేద్కర్ యువజన సంఘం భవనంలో ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి సభ్యులు మాట్లాడుతూ ఈ శోభాయాత్రను విజయవంతం చేయడానికి అందరం సమిష్ఠిగా కృషిచేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు,యువకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన మంత్రి సతీమణి వాసంతి



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి సతీమణి వాసంతి

**వనపర్తి టౌన్,మార్చి 10 ప్రభాతవార్త:** వనపర్తి మండలం పెద్దగూడెం తాండాలో బీఆర్ఎస్ నాయకుడు టి.కె.నాయక్ కుమారుడు రవి నాయక్ రిసెప్షన్, అదే తాండాకు చెందిన మోత్య నాయక్ కుమారుడు భీమా నాయక్ రిసెప్షన్ కు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సతీమణి వాసంతి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆమె వెంట వనపర్తి జిల్లా శిక్షణ కార్యక్రమాల అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, వనపర్తి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కె.మానిక్యం, ఎంపీటీసీ ధర్మ నాయక్, సర్పంచ్ జయలక్ష్మి,, వనపర్తి మండల యూత్ అధ్యక్షులు చిట్యాల రాము, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు కృష్ణనాయక్, గ్రామఅధ్యక్షులు రూప్ల, ఎస్టీసెల్ మండల నాయకులు, యూత్ అధ్యక్షులు రవి నారాయణ, బోజ్య నాయక్, నాచ్చనెల్లి మనోహర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రైమరీ హెల్త్ సెంటర్ పరిశీలన

**మద్దూరు,మార్చి 10 ప్రభాతవార్త :** మండలంలో పలు గ్రామ పంచాయతీలో జిల్లా గ్రామ పంచాయతీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి జ్యోతి మండలంలో పెద్దరుపాడు, రేణువట్ల, బూనీడు కంటి వెలుగు, ఎన్ఆర్‌జిఎస్ వర్క్‌సైట్లు పల్లె ప్రకృతివనం నిర్మాణంలో ఉన్న గ్రామ పంచాయతీ భవనాలను, ప్రైమరీ హెల్త్ సెంటర్ల భవనాలను పర్యవేక్షించారు. చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి మాట్లాడుతూ పనులు వీలైనంత తొందరగా పూర్తి చేసుకోవాలని సర్పంచ్‌లకు సూచించారు. కార్యక్రమంలో మండల అధికారులు, ఎంపిడిఓ విజయలక్ష్మి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ సెక్రెటరీ పాల్గొన్నారు.

## ఘనంగా వాసవిమాత పల్లకిసేవ

**దేవరకద్ర, మార్చి 10 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారినిపల్లకిలో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు, భక్తులు హరినామశ్చరణల మద్య ఈ సేవ ముందుకు కదిలింది. అనంతరం అమ్మవారి సన్నిధిలో అర్చకుడు హరిశంకరశర్మ అధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదతర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి మాత అమ్మవారు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్యవైశ్య సంఘం అధ్వర్యంలో భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.

**ఘనంగా కుంకుమార్చన:** దేవస్థానంలో శ్రీ చక్రాలతో అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలితా సహస్ర నామ



దేవరకద్రలో వాసవిమాతకు పూజలు చేస్తున్న భక్తులు

పారాయణం కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. మహామంగళ హారతి, ప్రసాదవితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ కల్వ కన్నయ్యశెట్టి, మహిళాసంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజుల రాణి, జిల్లా యువజన సంఘం కార్యదర్శి దోమ హరికాంత్‌లతోపాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

**అమరచింత,మార్చి10 ప్రభాతవార్త:** వివిధ రంగాల్లో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు అమలుచేయాలని వనపర్తి జిల్లా సీఐటీయు కార్యదర్శి పుట్ట ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయు ఆధ్వర్యంలో శుక్రవారం అమరచింత మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మున్సిపల్ కమీషనర్ మహ్మద్ ఖాజా కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణంలో పారిశుద్ద్య కార్మికులు, విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులకు 9నెలల ఎరియల్ పెండింగ్ లో ఉన్నాయని తక్షణమే ఇవ్వాలని ఆయన మున్సిపల్ అధికారులను కోరారు. అలాగే మున్సిపల్ కార్మికులకు వారాంతపు సెలవుతో పాటు దుస్తులు, సబ్బులు, మాస్కులు ఇవ్వాలని ఆయన అధికారులను కోరారు. మున్సిపల్ కమీషనర్ హామీ పెండింగ్ లో ఉన్నా 9నెలల ఏరియల్ ఈనెల 17 వరకు ఇస్తామని, మున్సిపల్ కార్మికులకు ఏడాదికి 15 సెలవులు అమలు



మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందిస్తున్న సీఐటీయు నాయకులు

చేస్తామని, వారాంతపు సెలవు ఇస్తామని మున్సిపల్ కమీషనర్ హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సీఐటీయు జిల్లా నాయకులు ఆర్.ఎన్.రమేష్, మున్సినల్ వైస్ చైర్మెన్ జీ.ఎస్.గోపి, ఎమ్.ప్రభాకర్, ప్రేమ్ కుమార్, హరికృష్ణ, సునిల్, కాకి శ్రీను, రవీందర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

**● ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వి.రజిని**

**వనపర్తి క్రైమ్,మార్చి 10 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలో 5వవార్డు వశ్యతాండాలో చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి.రజిని ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భ్రూణ హత్యలు, వరకట్న నిషేదం, గృహహింస చట్టం, బరణం, బాల్య వివాహాలు, ఆస్థి హక్కుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శోభరాణి, పస్పుల తిరుపతయ్య, ఉత్తరయ్య, కృష్ణయ్య, వార్డు కౌన్సిలర్ శాంతి, మహిళలు తాండా ప్రజలు పాల్గొన్నారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని న్యాయ విజ్ఞాన



సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి రజిని

సదస్సును మార్చి 4నుండి11వతేదీ వరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

## ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**● సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ**

**వనపర్తి టౌన్,మార్చి 10 ప్రభాతవార్త:** సీఐటీయు వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 5న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శుక్రవారం వనపర్తి జిల్లా చిట్యాల, చిమనగుంటపల్లి గ్రామాల్లో ప్రచారంనిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, కార్మిక వర్గానికి ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనంఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టానికి నిధులు పెంచాలని, ఉపాధి హామీ కూలీలకు సంవత్సరంలో 200 రోజులు కల్పించాలని, రోజు రూ.600 ఇవ్వాలని, పట్టణ ప్రాంతాలకు ఉపాధి హామీ పథకాన్ని వర్తింపజేయాలని, ఉపాధి హామీ పథకాన్ని వ్యవ



రైతు కూలీలతో మాట్లాడుతున్న సీఐటీయు నాయకులు

సాయానికి అనుసంధానం చేయాలని అన్నారు. పెట్రోల్, డీజీల్, వంట గ్యాస్ ధరలను తగ్గించాలని తదితర డిమాండ్ ల సాధన కోసం ఢిల్లీలో ఏప్రిల్ 5నజరిగే భారీ ప్రదర్శనలో లక్షలాదిమంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు కార్మికులు చిట్టెమ్మ, రేణుక, విజయ, జ్యోతి, వెంకటస్వామి, గ్రామ పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా

## హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలి

**● గద్వాల డీఎస్పీ రంగస్వామి**

**గద్వాల ప్రతినిధి,మార్చి 10 ప్రభాతవార్త:** మద్యం తాగి వాహనం నడపకూడదని, మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని గద్వాల డీఎస్పీ రంగస్వామి మద్యం తాగి వాహనం నడుపుతున్న వారికి హెచ్చరించారు. జిల్లా ఎస్పీ కె. సృజన ఆదేశాల మేరకు శుక్రవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ట్రాఫిక్ ఇన్స్టిట్యూట్ కార్యాలయంలో జిల్లా పరిధిలోని వివిధ మండలాల్లో మద్యం తాగి వాహనం నడుపుతూ పోలీసులకు పట్టుబడిన 24 మందికి గద్వాల ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ భాస్కర్ ఆధ్వర్యంలో గద్వాల డీఎస్పీ రంగస్వామి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రంగస్వామి మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలన్నారు. వాహనచోదకులు హెల్మెట్‌ను ఉపయోగించడం వల్ల అనుకోని రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే జరిగే అనర్థాలను ఆయన వారికి వివరించారు. వాహనచోదకులు ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని అప్పుడే రోడ్డు ప్రమాదాలు తగ్గడంతో



కౌన్సిలింగ్ ఇస్తున్న గద్వాల డీఎస్పీ రంగస్వామి

పాటు ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గుతాయని ఆయన అన్నారు. ప్రతిఒక్క వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తప్పనిసరిగా ఇన్సూరెన్స్ సదుపాయం కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో గద్వాల ట్రాఫిక్ ఎస్సై విజయ్‌భాస్కర్, ట్రాఫిక్ సిబ్బందిరమేష్, శివకుమార్ పాల్గొన్నారు.

## కార్మిక సంఘాలకు అండగా నిలిచింది రావుల

**ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం**



ఆటో యూనియన్ సభ్యులు టీడీపీ సభ్యత్వం పొందుతున్న దృశ్యం

**వనపర్తి టౌన్,మార్చి 10 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలో శుక్రవారం ఇంటింటికి తెలుగుదేశంలో భాగంగా టీఎన్‌టీయూసీ అధ్యక్షులు కొత్తగొల్ల శంకర్ ఆధ్వర్యంలో ఆటో కార్మికులు తెలుగుదేశం సభ్యత్వం స్వీకరించారు. ఈసందర్భంగా టీడీపీ జిల్లా అధ్యక్షుడు నందిమల్ల అశోక్ మాట్లాడుతూ మా ఆటో యూనియన్ సంఘానికి అన్ని రకాలుగా రావుల చంద్రశేఖర్‌రెడ్డి సహకారం అందించారని ఇప్పటికీ కూడా మాకు ఏ ఆపద వచ్చిన వెంటనే స్పందించే ఒకే నాయకుడు రావుల అని అన్నారు. మేమంత రావులనాయకత్వం కోరుకుంటున్నామనిఅన్నారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో గతంలో తెలుగుదేశం ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు వివరించి మరోసారి ప్రజల ఆశీర్వాదం కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహ్మద్, ఖలీల్, అనిల్ కుమార్, రసూల్, గంధం కురుమయ్య, బల్ల శ్రీను, శ్రీరాములు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలయాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రావుల..



**వనపర్తి టౌన్,మార్చి10 ప్రభాతవార్త:** వనపర్తి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి వివిధ శుభకార్యాల్లో పాల్గొన్నారు. వనపర్తి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ రంగం సాయమ్మ మనవడు సురేష్, మీనాక్షి లను ఆశీర్వదించారు. ఆయనతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు నాగర్‌కర్నూల్ పార్లమెంట్, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు బి.రాములు, రాష్ట్ర కార్యదర్శులు డి.అచ్యుతరామారావు, పి.సుధాకర్ నాయుడు, వనపర్తి మాజీ జడ్పీటీసీ ఏర్పుల వెంకటయ్య యాదవ్, తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జమీల్, కానాయపల్లి మాజీ సర్పంచ్ పోతులపల్లి యాదయ్య సాగర్, నాగర్‌కర్నూల్ పారల్మమెంట్ టీడీపీ సంయుక్త కార్యదర్శి ఉమ్మడి జిల్లా కార్యదర్శి మహ్మద్ దస్తగిరి, నందిమల్ల రమేష్, ఆటో యూనియన్ నాయకులు కొత్తగొల్ల శంకర్ పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్



వివాహ వేడుకలకు హాజరైన ప్రజా ప్రతినిధులు

**గద్వాల ప్రతినిధి,మార్చి 10 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని జమ్మిచెడు సిఎన్‌జి ఫంక్షన్ హాల్ జరిగిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ప్రవీణ్ (పూడూరు పాండు) సాహితి వివాహ వేడుకల్లో మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్, వైస్ ఛైర్మన్ బాబర్ హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆయురారోగ్యాలతోను, అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్ల చల్లగా ఉండాలని ఆశీర్వదించి నూతన దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నరహరి గౌడ్, కృష్ణ, నాయిబ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులుభగీరథ వంశీ, గోనెగండ్ల జగదీష్, వడ్డెకృష్ణ, బి. వీరేష్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి దేవుడిచ్చిన వరం



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

**అమరచింత,మార్చి 10 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు దేవుడు ఇచ్చిన వరమని ఆత్మకూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ గాయిత్రి రవికుమార్ అన్నారు. శుక్రవారం ఆత్మకూర్ మున్సిపల్ కేంద్రంలోని ఆత్మకూర్ పట్టణానికి చెందిన ప్రశాంతి కి రూ.60వేలు, చంద్రకాంత్ రూ.26వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆత్మకూర్ పట్టణ కేంద్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. అభివృద్ధి పార్టీలకు అతీతంగా అభివృద్ధి కి సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ విజయభాస్కర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, కౌన్సిలర్ మండ్ల రామకృష్ణ, గడ్డమీది శ్రీనువాసులు, మోసీన్ తదితరులు పాల్గొన్నారు.

## అక్షర దీక్షలో 38వ రోజు.. విద్యార్థులందరికి మొక్కల పంపిణీ

**పెద్దమందడి,మార్చి 10 ప్రభాతవార్త:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మనిగిల్లలో అమలు చేస్తున్న అక్షర దీక్ష 38వ రోజులో భాగంగా విద్యార్థులందరికి మొక్కలు పంపిణీ చేశారు. ఉన్నత పాఠశాల ప్రాంగణంలో బాదం, మునగ, కానుగ వంటి మొక్కలునాటారు. విద్యార్థులందరు అందరు అక్షరదీక్ష పాటిస్తున్నందుకు గుర్తుగా తమ ఇళ్ల దగ్గర ఒక మొక్కను నాటాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ గౌడ్ సూచించారు. ప్రతి విద్యార్థికి ఒక మొక్క ఇచ్చారు. ఈ సందర్భంగా మొక్కల ఆవశ్యకతను ఆర్డీఎస్ సంస్థ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలప్రధానోపాధ్యాయులు పి.శంకర్‌గౌడ్, ఉపాధ్యాయులు విష్ణువర్దన్, సురేఖ, చంద్రకళ, విజయ్‌కుమార్, రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ సభ్యులు జ్యోతి, అరుణ, మనిగిల్ల గ్రామ కార్యదర్శి శ్రీకృష్ణ నాయక్ పాల్గొన్నారు.



## కుక్క కాటుపై జాగ్రత్తలు తీసుకోవాలి

▶▶ జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ మహ్మద్ షేక్



అవగాహన కల్పిస్తున్న కమిషనర్ షేక్ మహ్మద్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి 10, ప్రభాతవార్త:** కుక్కకాటుపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా పిల్లల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ మహ్మద్‌షేక్ అన్నారు. జడ్చర్ల మండల కేంద్రంలోని సెయింట్ ఆగ్నేస్‌ఉన్నత పాఠశాలలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈమేరకు కమిషనర్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్రంలో జరిగిన సంఘటనలపై వివరించారు. కుక్కలు కరిచి ఓచిన్నారి మరణించడం బాధాకరణమన్నారు. వీధుల్లో తిరిగే కుక్కలపై జాగ్రత్తగా ఉండాలని ఎక్కడైనా ఇబ్బందిగా ఉంటే మున్సిపల్ సిబ్బంది దృష్టికి తీసుకురావాలని సూచించారు. కుక్కకాటు చాలా ప్రమాదమని, రేబిస్ వ్యాధి వచ్చే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు,స్కూల్ పిల్లల విషయంలో జాగ్రత్తలుతీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డాగ్స్ ఇన్‌చార్జి టీం కృష్ణయ్య,పాఠశాల కరస్పాండెంట్ మేరీ, హెచ్ఎం ఇందిరామేరీ, సుదాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పునరావాస పనులను వేగవంతం చేయాలి

- పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పనులపై కలెక్టర్ రవినాయక్ సమీక్ష

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి 10,ప్రభాతవార్త:** పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పునరావాస పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ జి రవినాయక్ ఆదేశించారు. శుక్రవారం ఆయన తన చాంబర్‌లో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కింద ఆర్ అండ్ ఆర్ పనులతోపాటు భూసేకరణపై ఇంజినీరింగ్,రెడెన్యూఅధికారులతో సమీక్షించారు. జూన్‌లోపు భూసేకరణకు సంబంధించిన అన్ని పనులకు పూర్తి చేసి చివరి దశకు తీసుకు రావాలని చెప్పారు. అదేవిధంగా ముంపునకు గురవుతున్న ఏడు గ్రామాలకు సంబంధించి పునరావాస కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా చూడాలన్నారు. అధికారులు ఆర్‌అండ్ ఆర్ పనుల విషయమై క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఎప్పటికప్పుడు పనులు వేగవంతం అయ్యేలా చూడాలన్నారు. సీసీఎల్‌ఏ డైరెక్టర్ రూఫస్‌దత్తం మాట్లాడుతూ ఆర్‌అండ్ ఆర్ పనులను ప్రాధాన్యత క్రమంలో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. పెండింగ్ భూసేకరణ ఉంటే పూర్తి చేయాలని కోరారు.

**కంపోస్ట్ ఎరువుల తయారు చేయాలి:** గ్రామంలో ఏర్పాటు చేసిన సెగ్రిగేషన్ షెడ్లలో తప్పనిసరిగా కంపోస్ట్ ఎరువులు తయారు చేసే విధంగా వినియోగంలోకి తేవాలని కలెక్టర్ రవినాయక్ తెలిపారు. శుక్రవారం ఆయన ఐడీవోసీ సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, ఎంపీవోలతో సమీక్ష నిర్వహించారు. తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాలకు ఇదివరకే నిర్దేశించిన విధంగా స్థలాలను గుర్తించి త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. కార్యదర్శులు సకాలంలో గ్రామల్లో హాజరై శానిటేషన్ పనులు చూడాలన్నారు. రూర్బన్‌పై ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఇందుకు సంబంధించి నివేదికలతో అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. వైకుంఠ ధామాలు వినియోగంలోకి వచ్చేలాచూడాలని, ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ కే సీతారామారావు,స్పెషల్ కలెక్టర్ పద్మశ్రీ, డీఆర్‌డీవో యాదయ్య, డీపీవో వెంకటేశ్వర్లు, జెడ్పీ సీఈవో జ్యోతి,ఏపీడీ జకియాసుల్తానా పాల్గొన్నారు.

## బిజెపి నాయకుడికి ఘన సన్మానం

**గద్వాల ప్రతినిధి ,మార్చి 10 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో అక్షయ మెన్స్ హబ్ రెడ్మెంట్ బట్టల షాపు పూజా కార్యక్రమంలో పాల్గొన్న గద్వాల పట్టణ బిజెపి పార్టీ అధ్యక్షులు బండల వెంకట్రాములు బిజెపి పార్టీ గద్వాల తాలూకా ఇంఛార్జి రామాంజనేయులు గద్వాల చేనేత సహకార సంఘం అధ్యక్షులు రామలింగేశ్వర కాంళ్లే,రాష్ట్ర బిజెపి ఓబిసిమోర్చా అధికార ప్రతినిధి నాగేందర్ యాదవ్ 9వ వార్డు కౌన్సిలర్ సంబారి శ్రీమన్నారాయణ, గద్వాల పట్టణ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు నామాల శ్రీకాంత్, గద్వాల పట్టణ పద్మశాలీ యువజనసంఘం మాజీ అధ్యక్షులుకోట నరసింహులు, శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. వీరికి షాపు యజమాని మధుసూదన్ బిజెపి పార్టీ చేనేత సెల్ జిల్లా కన్వీనర్ రామకృష్ణ చిరు సత్కారం చేశారు. కార్యక్రమంలో పోతు భీమేష్, చిన్ని నాగరాజు, వెంకటేష్, వీరన్న పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న జిఎంఆర్

**మూసాపేట,మార్చి 10 ప్రభాతవార్త:** మూసాపేట మండలం అచ్చయ్యపల్లి గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాతర్ల నాగయ్య కుమారుడి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జి. మధుసూదన్‌రెడ్డి. కార్యక్రమంలో మూసపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శెట్టి చంద్రశేఖర్, గనంపేట సింగిల్ డైరెక్టర్ రామ్‌కుమార్, సురేష్, అచ్యుతారెడ్డి,జానంపేట మాజీ సర్పంచ్ శివరాములు, కావలి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అందరు వినియోగించుకోవాలి

**అడ్డాకుల,మార్చి 10 ప్రభాతవార్త:** ఆయుష్మాన్ భారత పథకం ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో అఖండ భారతదేశంలో దిగ్విజయంగా కొనసాగుతుంది. శుక్రవారం అడ్డాకుల మండలం కన్మనూరు గ్రామంలో ఈ పథకాన్ని బీజేపీ ఓబీసీ మండల అధ్యక్షుడు అస్కాని రమేష్ సాగర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయుష్మాన్ బారత్ పథకం కొంత ఆలస్యంగా మన రాష్ట్రంలో జరుగుతున్న అర్హులైన ప్రజలందు ఈ పథకాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీబూత్‌అధ్యక్షుడు వినోద్ సాగర్,నరేష్ యాదవ్,బాలరాజు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వేసవి కాలంలో జాగ్రత్త : మండల వైద్యాధికారి

**వీపనగండ్ల,మార్చి 10 ప్రభాతవార్త:**మండల కేంద్రంలోని ప్రాథమిక ఆసుపత్రిలో మండల వైద్యాధికారి వంశీకృష్ణ శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాల ఆశ వర్కర్లకు వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రతి గ్రామంలో ప్రజలకు తగిన సూచనలు ఇవ్వాలని ఆశవర్కర్లకు సూచించారు. ప్రతి ఒక్క ఆశవర్కర్లు గ్రామంలో తిరిగి వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించాలని ఆయన తెలిపారు.

## గ్రూప్స్, కానిస్టేబుల్, ఎస్సై అభ్యర్థులకు శిక్షణ

**అలంపూర్,మార్చి 10 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గ శాంతినగర్‌ఎస్సై,కానిస్టేబుల్, గ్రూప్స్‌కోచింగ్ విజయవంతంగా కొనసాగుతుంది. గత కొద్దికాలంగా శాంతినగర్ పట్టణంలోని ఆర్విశేషు ఆధ్వర్యంలో వివిధ మండలాలకు, నగరాలకు చెందిన అభ్యర్థులకు గ్రూప్స్, ఎస్సై, కానిస్టేబుల్ శిక్షణ ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఆర్‌వి శేషు మాట్లాడుతూ కానిస్టేబుల్ మెయిన్స్,ఎస్సై,మెయిన్స్, గ్రూప్స్ వంటి కోచింగ్ పల్లెటూరులో ఉన్న పేద విద్యార్థులకు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఇంకా ఎవరైనా అభ్యర్థులు ఉంటే కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చూసుకోవాలని తెలిపారు. పేద విద్యార్థులకు ప్రజలకు ఎటువంటి సహాయం కావాలన్నా తన వంతు సహాయం చేస్తానని అన్నారు.ఏ అధికార నాయకులు చేయలేనంతగ ఆర్.వి శేషుమన శాంతినగర్ పట్టణంలోని నిరుపేదలైన విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. అభ్యర్థులు ఎవరైనా ఉంటే సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్రఅధ్యక్షుడు ఆర్‌విశేషు,యూత్‌ఫర్‌పబ్లిక్ టీం పాల్గొన్నారు.

## విద్యార్థులకు అంబాసిడర్ ప్లాట్‌ఫామ్, షీటీంలపై అవగాహన

**తెల్కపల్లి,మార్చి 10 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఆలేరు గ్రామంలో జడ్పీహెచ్‌ఎస్ స్కూల్‌లో సైబర్ అంబాసిడర్ ప్లాట్‌ఫామ్ ప్రోగ్రాం, షీటీం అవగాహన సదస్సులో షీటీంలపై అవగాహన సదస్సులు శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో షీటీం మెంబర్ వెంకటయ్య మాట్లాడుతూ సమాజంలో ఆన్‌లైన్‌లో జరుగుతున్న మోసాలపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని సైబర్ వలలో చిక్కుకోడదని అప్రమత్తంగా ఉండాలని ఉమెన్ సేఫ్టీ వింగ్ సైబర్ అంబాసిడర్ ప్లాట్‌ఫాం సిఎపి ప్రోగ్రాంను చక్కగా వినియోగించుకోవాలన్నారు.మహిళలపై జరుగుతున్న అన్యాయాలను వేధింపులను ఎలా ఎదుర్కోవాలో అవగాహన కల్పించారు. గుర్తు తెలియని వ్యక్తులు సామాజిక మధ్యమాల్లో మెసేజ్‌లు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తే నిర్భయంగా 100కు లేదా షీటీం 8712657676 కు ఫోన్‌చేసి సహాయం పొందాలని అన్నారు. సచ సునిత మాట్లాడుతూ సచ సెంటర్ గురించి ఇందులో ఆపదలో ఉన్న మహిళలకు జరిగే సహాయం గురించి వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయకులు బ్లూ కోర్ట్ పిసి ఊశన్న, హెచ్‌జి కృష్ణ, 130 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ముగిసిన శ్రీఆంజనేయస్వామి పునప్రతిష్ట పూజలు



చిన్నరాజమూర్ ఆంజనేయస్వామి దేవస్థానంలో పూజలు నిర్వహిస్తున్న వేధపండితులు, కొలువుదీరిన స్వామివారు

**దేవరకద్ర,మార్చి 10 ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రధాన దేవాలయాలలోని ఒకటైన దేవరకద్ర మండలం చిన్నరాజమూర్ వ్యాసరాయ ప్రతిష్టిత శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో స్వామివారి పునప్రతిష్ట మహోత్సవ పూజలు శుక్రవారం అంగరంగ వైభవంగా ముగిశాయి.ఈ నెల 9న ఈ పున ప్రతిష్ట పూజలు పారంభమయ్యాయి. దాదాపు రూ.40 లక్షల వ్యయంతో గర్భాలయనిర్మాణ పునర్నిర్మాణ పనులు చేపట్టారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రత్యేక చొరవతో దేవస్థానం అభివృద్ధికి ఈ నిధులు మంజూరయ్యాయి.ఈ సందర్భంగా పునప్రతిష్ట పూజల చివరి రోజు స్వామివారి సన్నిధిలో స్వామివారి ప్రతిస్థాపన పూజను సాంప్రదాయరీతిలో నిర్వహించారు. అలాగే పంచామృతాభిషేకం, అలంకారం, సంస్థానపూజ తదితర పూజలు నిర్వహించారు.

**శ్రీశ్రీ1008 శ్రీసత్యాత్మతీర్థుల వారికి ఘనస్వాగతం:** చిన్నరాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద శుక్రవారం వచ్చిన కర్ణాటకలోని మలిఖేడ్ ఉత్తరాధిమఠం పీఠాదిపతి శ్రీశ్రీ1008శ్రీ సత్యాత్మతీర్థుల వారికి పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఈ పీఠాదిపతి అధ్వర్యంలోనే ఈ పునప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానంలో ఆహ్వాహిత దేవతలకు ప్రదోశ పూజ,అనుగ్రహ సందేశం, మహ మంగళ మారతి కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే పీఠాదిపతి అనుగ్రహసందేశాన్ని ఇచ్చారు. వేధ పండితుల అధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే తీర్థప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం వ్యవస్థాపక వంశీయులు రాఘవేంద్రాచారి, పరిమళాచారి, రామాచారి, భీమాచారి, హన్మేష్‌చారిలతో పాటు గ్రామస్థులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే టీయుటీఎఫ్ ధ్యేయం

● పదోన్నతులు, బదిలీల ప్రక్రియను పారంభించాలి: తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వనపర్తి జిల్లా అధ్యక్షులు పి.బాలచెన్నయ్య, ప్రధాన కార్యదర్శి గంధం దాస్



**పెద్దమందడి,మార్చి 10 ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ ఎన్నికలు ముగియగానే పదోన్నతులు, బదిలీల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని తెలంగాణ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ వనపర్తి జిల్లా అధ్యక్షులు పి.బాలచెన్నయ్య, ప్రధాన కార్యదర్శి గంధం దాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం వనపర్తి జిల్లాలోని ఘణపురం, పెద్దమందడి మండలాల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులను కలిసి వారిని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 8సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు పదోన్నతులు, 5సంవత్సరాలుగా బదిలీలు లేవని తద్వారా విద్యారంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం జోక్యం చేసుకోని పదోన్నతుల ప్రక్రియను పున:ప్రారంభించేందుకుచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పండిత, పీఈటీ పోస్టులకు, పీఎస్ హెడ్మాస్టర్స్ లను మంజూరు చేసి ఈ షెడ్యూల్‌లోనే పదోన్నతులు కల్పించాలని కోరారు. 317 బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, సీపీఎస్ రద్దు చేయాలని అన్నారు. తమ సంఘం తెలంగాణ కోసంఏర్పడింది, ఉద్యమసమయంలో సమైక్యవాదాన్ని వీడితెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషిం చిందని గుర్తు చేశారు. తమ సంఘ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు దేవన్న గారి మల్లారెడ్డి ఎన్నికల్లో ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నరని ఆయనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయులను కోరారు.

# గృహ కార్మికుల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



ఆందోళన వ్యక్తం చేస్తున్న గృహ కార్మికులు

**వనపర్తి టౌన్,మార్చి 10 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో గృహ కార్మికుల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడ్వకేట్ జయలక్ష్మీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గృహ కార్మికులు కాలంతో పోటీ పడుతూ ఉరుకులు పరుగుల జీవితం గడుపుతున్న ఉద్యోగులకు ఇంటి పనులు చేసుకోవడం కొంచెం కష్టమే అలాంటి వారికి హోం మెయిడ్ తప్పనిసరి అని అన్నారు. సృష్టికి మహిళా అని మహిళలు మార్పులు వస్తే ప్రపంచాన్ని ఏలవచ్చు అని ప్రతి ఇంటిలో మహిళా ఓపిక సహనం ఉండాలని, మన పిల్లలను క్రమశిక్షణ కలిగి పెంచాలని అన్నారు. ఇంటి యజమానురాలు సరిగ్గా ఉంటే ఇంటిలో ఎలాంటి గొడవలు కాకుండా ఉంటాయని తెలిపారు.తమకు డిమాండ్ ఉన్న జీతం మాత్రం రూ.7వేల లోపే ఉంటుందని వాపోతున్నారు. నెలకు రూ.10వేలు ఇప్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏండ్లుగా ఇదే పనిలో ఉంటున్నా కుటుంబం గడవడం కష్టంగా ఉంటోందని ఈఎస్‌ఐ, పెన్షన్ సౌకర్యాలు కల్పించాలని వీరికి వారాంతపు సులవు ఇవ్వాలని డిమాండ్ చేశారు.తమతో పని చేయించుకుంటున్నారు కానీ జీతం పెంచడం లేదని గృహ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. రోజుకు 8గంటలకు పైగా పని చేయించుకుంటూ చాలీచాలని జీతాలు ఇస్తున్నారని వాపో యారు. ఇలాగైతే ఓల్టేజ్ వర్కర్స్ ఎలాబతుకుతారని డొమెస్టిక్ వర్కర్స్ అసోసియేషన్ ఆవేదన వ్యకకతం చేస్తోందని అన్నారు. ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ కేటాయించాలని, ఏఎస్‌ఐ సౌకర్యం కల్పించాలని తెలిపారు. గ్రేట్ వ్యాప్తంగా దాదాపు లక్షల మంది డొమెస్టిక్ వర్కర్లు ఉండగా లక్షన్నర మందికి పైగా అసోసియేషన్ సభ్యులుగా ఉన్నారు. వీరంతా తరుచూ సమావేశాలు ఏర్పాటుచేసుకొని సమస్యల పరిష్కారాలపై చర్చించు కుంటున్నామని అన్నారు.

# అడ్డాకుల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన నేత కందూరు నారాయణ

## ఆయన మరణం పేదలకు తీరని లోటు: అడ్డాకుల సర్పంచ్ మంజుల భీమన్న యాదవ్



కందూరు నారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న అడ్డాకుల సర్పంచ్ మంజుల భీమన్న యాదవ్

**అడ్డాకుల,మార్చి 10 ప్రభాతవార్త:** అడ్డాకుల మండల అభివృద్ధి స్వర్గీయ మాజీ ఎంపీపీ కందూరు నారాయణ అహర్నిశలు శ్రమించారని అడ్డాకుల సర్పంచ్ మంజుల భీమన్న యాదవ్ కొనియాడారు. కందూరు నారాయణ 19వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. అడ్డాకుల, మూసాపేట ఉమ్మడి మండలానికి కందూరు నారాయణ పీఏసీఎస్ చైర్మెన్, జడ్పీటీసీ, ఎంపీపీ గా బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని పేదల అభ్యున్నతి కోసం పరితపించే నాయకుడిగా ఉమ్మడి జిల్లాలో పేరు ప్రఖ్యాతలు సాధించారని అన్నారు. బలహీన వర్గాల కోసమే ఆయన ప్రాణాలను సైతం పణంగా పెట్టి మండలంలో పర్యటించేవాడని పాఠశాలలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న కందూరు నారాయణ హత్య గావించబడ్డారని 19సంవత్సరాలు క్రితం మృతి చెందినప్పటికీ కూడా ప్రజల గుండెల్లో ఆయన జ్ఞాపకాలు పదిలంగా ఉన్నాయని, మహానాయకుడిగా నిలిచిన కందూరు నారాయణను నేటి రాజకీయ నాయకులు స్పూర్తిగా తీసుకొని పాలన కొనసాగించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడ్డాకుల మండల గ్రామస్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి



మహిళా ఉద్యోగులను సన్మానిస్తున్న డీఈఓ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి10, ప్రభాతవార్త:** మహిళలకు సావిత్రి బాయి పూలే మహిళా ఉపాధ్యాయులు, ఉద్యోగస్తులకు దికూ ్చి అని డీఈఓ గోవిందరాజులు అన్నారు. సావిత్రిబాయి సేవలు మరువలేనివన్నారు. సావిత్రిబాయి పూలే వర్ధంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి డీఈఓ కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగస్తులను ఆయన శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే సమాజంలో విద్యాభివృద్ధి కోసం విశేషంగా కృషి చేశారని, అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి అణగారిన వర్గాల్లో విద్య వ్యాప్తి కోసం నిరంతరం పాటు పడిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. కార్యక్రమంలో మహిళా ఉద్యోగస్తులు సూర్య చైతన్య,శైలజ, మౌనిక, ప్రేమలత, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసచారి తదితరులు ఉన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులు



మాట్లాడుతున్న జిల్లా ఇంచార్జీ కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్

**వనపర్తి ప్రతినిధి,మార్చి 10 ప్రభాతవార్త:** షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, సహాయ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి వనపర్తి ఆధ్వర్యంలో 10వ తరగతికి చెందిన జంగిడిపురం ఎస్సీ వసతిగృహంలో విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ ప్రేరణ తరగతులను జిల్లా ఇంచార్జీ కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్ జ్యోతి ప్రజ్వల చేసి వసతి గృహ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ ప్రేరణ తరగతులలో,మోటివేషనల్ స్పీకర్స్ ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారిని సుషిత, వసతిగృహ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**కొత్తకోట,మార్చి 10 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ పలువురిని ఆకర్షించారు. మొత్తం 35మంది విద్యార్థులు ఉపాధ్యాయులు వ్యవహరించారు. డీఈఓగా నందిని,ఎంఈఓనరేష్, ప్రధానోపాధ్యాయ రాలు శ్రీలత వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శేఖర్, ఉపాధ్యాయులు రామసుబ్బారెడ్డి, వెంకటరాములు, చంద్రమౌళి, అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగంధం రాములు పాటను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ శ్రీసురభివాణి దేవి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,మార్చి 10 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రవేటు ఉద్యోగ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీగంధం రాములు గారి పాటను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ శ్రీమతి సురభివాణి దేవి తెలంగాణ మలిదశ ఉద్యమం నాటి నుంచి నేటి వరకు కెసీఆర్‌గారి అడుగుజాడల్లో నడుస్తున్నటివంటి ప్రజా సేవకుడు,తెలంగాణ ప్రవేటు ఉద్యోగసంఘాన్ని స్థాపించి కొన్ని వేల జాబ్ మేళాలు నిర్వహించి లక్షల మంది నిరుద్యోగులకు ప్రవేటురంగంలో ఉపాధి కల్పిస్తూ వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తూ నిరంతరం ప్రవేటు ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తూ వాటిపైపోరాటం చేస్తూ తెలంగాణ ప్రభుత్వం మరియు కెసీఆర్ గారి అండదండలు మనకి ఎప్పుడూ ఉంటాయని భరోసానిస్తునటువంటి గొప్పమనస్సు ప్రజాసేవకులు. శ్రీగంధం రాములు గారి మీద పాటను మహబూబ్‌నగర్ జిల్లా రామచంద్రపూర్ గ్రామవాసి తెలంగాణ ప్రవేటు ఉద్యోగ సంఘం రాష్ట్ర కార్యదర్శి టంకరి శివప్రసాద్ బహూకరించారు.ఈ కార్యక్రమంలో మహిళలు, తరితరులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**వీపనగండ్ల,మార్చి 10 ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.భవన్, జిల్లా కలెక్టర్ పి.కళ్యాణి, డీఈఓ ఎం.భారతి లుగా వ్యవహరించారు. వీరితో పాటు 33మంది విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చక్కని ఆహార్యంతో బోధన చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసీ చైర్మెన్ రమేష్, సర్పంచ్ రఘునాథ్‌రెడ్డి, పాఠశాలప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, న్యాయనిర్ణేతలుగా ఉపాధ్యాయులు డా.భానుచందర్, ఎన్.పులిందర్ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజు, కృష్ణవేణి, చంద్రశేఖర్,శివుడు, కె.అంజియ,షబ్బీర్, అహ్మద్, అలివేలు, శేఖర్ లుపాల్గొన్నారు.

**సంగినేనిపల్లిలో:** సంగినేనిపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకోవడం జరిగింది. విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి ఉత్సాహంతో పాల్గొన్నారు. డీఈఓ దేవేందర్, హెడ్మాస్టర్ భానుప్రసాద్‌లు వ్యవహరించారు. ఉత్తమ ప్రదర్శన చేసిన నరేందర్, రితీష్ కుమార్,శివలీలలకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.బాలేశ్వరయ్య, ఉపాధ్యాయులు కురుమూర్తి, చిన్న రాముడు, అరుణ, లు పాల్గొన్నారు.

**లింగాల,మార్చి 10 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కోమటికుంట గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు విద్యాదోభన చేశారు. జిల్లా కలెక్టర్‌గా త్రివేణి, జిల్లా విద్యాశాఖ అధికారిగా కడెం లావణ్య, మండల విద్యాధికారిగా ఇరగొట్టి శ్రావ్య, ప్రధానోపాధ్యాయులుగా బి. అను, చాత్రోపాధ్యాయులుగా 23 మంది విద్యార్థులు వ్యవహరించారు. పిఈటిలుగా డి. కరుణశ్రీ, స్వాతి, పిఈటిలుగా బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజిలాల్ మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే క్రమశిక్షణ అలవర్చుకుంటూ, ఒక క్రమమైన పద్ధతిలో చదువుకుంటే భవిష్యత్తులో మంచి భారత భావిభారత పౌరులుగా ఎదగవచ్చన్నారు. గ్రామంలో నిరక్షరాస్యులు చాలా మంది ఉన్నారని, వీరిని అక్షరాస్యులుగామార్చే బాధ్యత సమాజంలో ఉపాధ్యాయులది, పౌరులది అని అన్నారు. విద్యార్థులు వారు బోధించినటువంటి వివిధ అంశాలను వారి అనుభవాలనుచాలా చక్కగా వివరించారు. అదేవిధంగా జీలుగుపల్లి పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సిబ్బందికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సన్మానం చేశారు.కార్యక్రమంలో సర్పంచ్ గుడిబచ్చన్న, ప్రధానోపాధ్యాయురాలు అపర్ణరెడ్డి,ఉపాధ్యాయులు కె.తిరుపతి,ఎ. విజయ్, పి. అనిల్, వి. వెంకటేష్, అంగన్‌వాడి టీచర్ సువర్ణ, కౌసల్య పాల్గొన్నారు.

**తెల్కపల్లి,మార్చి 10 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని సిద్ధార్థ మోడల్ స్కూల్లో గురువారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిపి కొమ్ము మధు, ఎంపిటిసి ఆర్. రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని వారు కోరారు. విద్యార్థి కలెక్టర్‌గా నవీన్‌కుమార్, ఆర్జెడిగా విశ్వాంత్‌గౌడ్, డీఈఓగా కార్తీక, డిప్యూటి డీఈఓగా సాత్విక్, యశ్వంత్, కరస్పాండెంట్‌గా రిషిక, ప్రిన్సిపల్‌గా అద్వితసాయి, ప్రశాంతి, వైస్ ప్రిన్సిపల్‌గా ఉదయ్, అనిల్ మరో 60 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా తమ బాధ్యతలు పోషించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక ఉపాధ్యాయుని కష్టనష్టాలు విద్యార్థులకు తెలియజేయడానికి స్వయం క్రమశిక్షణతో మెలగాలని వారు కోరారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ విజయగౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వాహనాల ఆకస్మిక తనిఖీ

**నారాయణపేట ప్రతినిధి,మార్చి 10 ప్రభాతవార్త:** జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా ప్రతి ఒక్కరు ఆర్సీ, లైసెన్స్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ మొదలగు పత్రాలు కలిగి ఉండాలని, పెండింగ్‌లో ఉన్న ఛాలన్స్ వెంటనే చెల్లించాలని వాహనదారులకు పోలీసులు తెలిపారు. వాహనాలు, దొంగతనాలు జరగకుండా వాహనాలు నంబర్ ప్లేట్లు ఖచ్చితంగా వేసుకోవాలని సూచించారు. వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో ట్రాఫిక్‌రూల్స్ పాటించాలని వాహనదారులు తప్పకుండా సీట్‌బెల్టు, హెల్మెట్ ధరించాలని,ర్యాష్ డ్రైవింగ్ చేయరాదని పరిమిత వేగంలో వాహనాలు నడపాలని,మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, గూడ్స్ వాహనాలు ఓవర్ లోడ్ చేసుకోరాదని, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణీకులను/విద్యార్థులను/కూలీలను ఎక్కించుకోరాదని వాహనదారులకు పోలీసులు తెలిపారు.

## ఘనంగా సావిత్రి బాయి పూలే వర్ధంతి

**గండీడ్,మార్చి 10 ప్రభాతవార్త:** చదువుల తల్లి సరస్వతి సావిత్రిబాయి పూలె 126వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా గొప్ప సంఘ సంస్కర్తగా ఎన్నో అవమానాలు ఎదుర్కొంటూ ప్రతి మహిళ చదువుకోవాలని పోరాడిన యోధురాలు పురుషుడితో సమానంగా స్త్రీ చదువుకోవాలని కోట్ల మందికి విద్యావిధాత అయిన సావిత్రిబాయి తన భర్త జ్యోతిరావు పూలెతో కలిసి 1848 జనవరి 1న పూణెలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి శాంత రంగ్య, బిజెపి వేణుగౌడ్, ఎంపిటిసి మోహన్‌నాయక్, జనార్ధన్, మహాలక్ష్మి, దశరథ్‌గౌడ్,పిఎసిఎస్ డైరెక్టర్ ఇంతియాజ్, వార్డు మెంబర్ లక్ష్మణ్, మాజీ సర్పంచ్ మాధవ్, రఘు, సుశీల తదితరులు పాల్గొన్నారు.

## నామకరణ, జన్మదిన వేడుకలకు హాజరైన బిఆర్ఎస్ నాయకుడు

**అలంపూర్,మార్చి 10 ప్రభాతవార్త :** కర్నూల్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో జరిగిన అలంపూర్ నియోజకవర్గంలోని ఇటిక్యాల మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ యువ నాయకులు అవినాష్ కుమారుని జన్మదిన, నామకరణ వేడుకకు హాజరై ఆర్. కిశోర్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు శాలువా, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఆనంద్, వెంకట్రాములు, హుస్సేన్, విజయ్, తిరుమల్, పాండు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం



**లింగాల,మార్చి 10 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొత్తకుంటపల్లి గ్రామంలో ముదిరాజ్ కాలనీలో ఎన్ఆర్ఈఈజిఎస్ నిధులతో సిసి రోడ్లు పనులను సర్పంచ్ పర్వతాలు, సింగిల్ విండో డైరెక్టర్ బాలరాజ్‌గౌడ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్, డైరెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యమన్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. గ్రామీణాభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఇంతకు ముందు సిసి రోడ్లు వేయని వార్డులో సిసి రోడ్లు వేసి పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కురుమయ్య, నాయకులు ఎ. శ్రీనివాసులు,టి. రాజు, రాజేందర్ పాల్గొన్నారు.